ఆంధ్రజ్యోతి
రంజాన్ వేళలు | ఇఫ్తార్: 6.34 | సహర్ : 4.48 (సోమవారం)
ANDHRAJYOTHY



సూర్యాపేట
5
ఆదివారం 24 మార్చి 2024

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	: 18004251442
యాదాద్రి	: 1800 425 7106
సూర్యాపేట	: 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 65

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.140	203	231
సూర్యాపేట	రూ.130	190	220
నల్లగొండ	రూ.146	210	234

ఉష్ణోగ్రత గరిష్ఠం 38.5 । కనిష్ఠం 24.0



వారంలో పంటల ప్రణాళిక

వానాకాలం, యాసంగిపై దృష్టి
11అంశాల ఆధారంగా నివేదిక
పంటల దిగుబడి, రైతుల ఆర్థిక అభివృద్ధే లక్ష్యం

రాష్ట్రం ప్రభుత్వం దక్షిణ తెలంగాణ ప్రాంతంలోని జిల్లాల్లో వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకు ప్రణాళికలు రూపొందించనుంది. నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈనెల 21, 22 తేదీల్లో ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం, దక్షిణ తెలంగాణ మండల వ్యవసాయ పరిశోధన విస్తరణ అధికారుల సలహా సంఘ సమావేశం చేసిన పలు సూచనల ఆధారంగా దక్షిణ తెలంగాణ ప్రాంతంలోని 11 జిల్లాల్లో వ్యవసాయాన్ని పండుగలా మార్చేందుకు ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోనుంది.
- నల్లగొండ

రాష్ట్రంలోని జోగులాంబగద్వాల, వనపర్తి, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి, నల్లగొండ, వికారాబాద్, మేడ్చల్‌మల్కాజ్‌గిరి,రంగారెడ్డి జిల్లాల్లో వ్యవసాయ స్థితిగతులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకుని రైతులను గట్టెక్కించాలనేది ప్రభుత్వ ఉద్దేశం. ఆ దిశగానే నల్లగొండలో నిర్వహించిన సమావేశాల ఆధారంగా నివేదిక రూపొందించనున్నారు. ఇప్పటికే రైతులు కరువు కాటకాలతో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో రైతాంగాన్ని గట్టెక్కించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. రైతులు వ్యవసాయంలో నష్టపోవడానికి కారణాలను విశ్లేషిస్తూ, వారికి ప్రోత్సాహకాలు ఇస్తూ ఆర్థికంగా వృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించనుంది.

పంటల ప్రణాళికలు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా ప్రణాళికలు రానున్నాయి. దక్షిణ తెలంగాణలోని మిగతా జిల్లాలతో పాటు నల్లగొండ, యాదాద్రిభువనగిరి, సూర్యాపేట జిల్లాల రైతులకు మేలు కలిగేలా చర్యలు తీసుకోనున్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన దక్షిణ తెలంగాణ సమావేశంలో మొత్తం 11 అంశాల ఆధారంగా తీసుకున్న నిర్ణయాలను నివేదిక రూపంలో వ్యవసాయ విశ్వవిద్యాలయాల ఉన్నతాధికారులు ప్రభుత్వానికి సిఫారసు చేస్తారు. ముఖ్యంగా భూసారం, అపరాలు, మిల్లెట్లు, వరి, పత్తి, ఉద్యాన పంటలు, ఆరుతడి పంటలు, తెగుళ్లు, కీటకాలు, ఇంకా ఇతర అంశాలను రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు జరిపిన చర్చలను క్రోడీకరించుకుని నివేదికను తయారు చేయనున్నారు. అనంతరం దక్షిణ తెలంగాణ ప్రాంతంలోని 11 జిల్లాల్లో రైతులకు ప్రయోజనం చేకూరేలా ప్రణాళికలు రూపొందించనున్నారు. ఈ వారంలో వానాకాలం, వచ్చే యాసంగి సీజన్‌కు సంబంధించి నూతన పంటల ప్రణాళిక వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ ప్రణాళిక ఆధారంగా రైతులకు ఉపయోగపడే విధంగా మెళకువలు, సూచనలు, సలహాలు, వ్యవసాయ యాంత్రీకరణ విధానం, అత్యాధునిక విధానాలు అనుసరిస్తూ రైతులు అత్యధిక పంటల దిగుబడి సాధించేలా ప్రణాళికలు రానున్నాయి.

భూముల తీరుతెన్నులు, పంటల దిగుబడులపై


నల్లగొండ, యాదాద్రి, సూర్యాపేట జిల్లాల్లో భూసారం తీరుతెన్నులు,పంటల దిగుబడులపై శాస్త్రవేత్తలు, అధికారులు పరిశీలన చేయనున్నారు. పంటలు దిగుబడి తగ్గడానికి, తెగుళ్ల రావడానికి కారణాలు ఏమిటనేది భూసార పరీక్షలు ద్వారా తెలుసుకోనున్నారు. ప్రతీ వ్యవసాయ సీజన్‌లో రైతులు ఏదో విధంగా నష్టాలకు గురవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. దీన్ని పరిగణనలోనికి తీసుకున్న శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు రైతులను గట్టెక్కించేలా నిర్ణయాలు చేయనున్నారు. వ్యవసాయ యాంత్రీకరణ, కూలీల కొరతను అధిగమించడం, రాష్ట్రానికి, దేశానికి అవసరమైన పంటలను సాగుచేయడానికి ఉమ్మడి నల్లగొండ జిల్లాను తీర్చిదిద్దాలన్న ఆలోచన చేస్తున్నారు. ఇక రైతు వేదికల విషయానికి వస్తే మూడు జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో ఇప్పటికే గుర్తించిన రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ విధానాన్ని ఏర్పాటు చేశారు. వాటి ద్వారా కూడా రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించనున్నారు.

రైతులకు ప్రయోనకరంగా నిర్ణయాలు



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకున్నాయి. ఈ వారంలో నూతన పంటల ప్రణాళిక వచ్చే అవకాశం ఉంది. రైతులు ఆర్థికంగా బలోపేతం కావడం కోసం ఏ పంటలు సాగు చేయాలి, యాజమాన్య పద్ధతులు ఎలా ఉండాలి అనే అంశాల గురించి ప్రణాళిక ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నల్లగొండలో నిర్వహించిన దక్షిణ తెలంగాణ అధికారుల సమావేశం కారణంగా రూపొందనున్న ప్రణాళికలు దక్షిణ తెలంగాణ జిల్లాలకు ప్రధానంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రైతులకు ఎంతగానో మేలు చేకూర్చనున్నాయి.
- పి.శ్రవణ్‌కుమార్, నల్లగొండ జేడీఏ

పప్పు దినుసులు, నూనె గింజల ఉత్పత్తులపై దృష్టి



ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం నూతన పంటల ప్రణాళికను రూపొందిస్తుండగా, మరో వైపు కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పప్పు దినుసులు, నూనె గింజల పంటల విస్తీర్ణాన్ని పెంపొందించేందుకు వ్యవసాయ విస్తరణ, పరిశోధన అధికారులను దృష్టి సారించాలని కోరింది. ఈ నేపథ్యంలో దక్షిణ తెలంగాణ వ్యవసాయ అధికారుల సమావేశం ఆ వైపుగా చర్చించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సుమారు 21.50లక్షలకు పైగా ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతున్నాయి. అందులో అత్యధిక శాతం అంటే 95శాతానికి పైగా వరి, పత్తి పంటలనే రైతులు సాగు చేస్తున్నారు. ఇటీవల వర్షాలు లేక, తెగుళ్ల బారిన పడటంతో పత్తి దిగుబడి రాలేదు. దీంతో పాటు భూగర్భ జలాలు అడుగంటి వరిచేలు కూడా ఎండిపోయాయి. కేవలం 5శాతం మాత్రమే ఇతర పంటలు సాగవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో దాదాపు 30శాతం భూముల్లో పప్పు దినుసులు, నూనె గింజల పంట విస్తీర్ణం ఉండే విధంగా అధికారులు ఆలోచనలు చేస్తున్నారు. అందుకు అనుగుణంగా రైతులను చైతన్యం చేయాలని యోచిస్తున్నారు.



క్యామ మల్లేష్
కంచర్ల కృష్ణారెడ్డి

లోకసభ సమరానికి బీఆర్‌ఎస్ సిద్ధమైంది. తర్జనభర్జనల అనంతరం శనివారం ఉమ్మడి జిల్లాలో రెండు సీట్లకు అభ్యర్థులను పార్టీ అధినేత, మాజీ సీఎం కె.చంద్రశేఖర్‌రావు ప్రకటించారు. నల్లగొండ స్థానాన్ని రెడ్డి సామాజికవర్గ నేతకు ప్రకటించగా, భువనగిరి స్థానాన్ని బీసీ వర్గ నేతకు కేటాయించారు. నల్లగొండ ఎంపీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సోదరుడు, సీనియర్ నేత కంచర్ల కృష్ణారెడ్డికి టికెట్ దక్కింది. భువనగిరి ఎంపీ స్థానం నుంచి బీసీవర్గనేత, మాజీ ఎమ్మెల్యే క్యామ మల్లేష్‌యాదవ్ బరిలో దిగనున్నారు. సామాజిక సమీకరణాలను సమతుల్యం చేస్తూ బలమైన అభ్యర్థులను పోటీలో దింపడం ద్వారా లోకసభ ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు బీఆర్‌ఎస్ సంకేతాలిచ్చింది.
- (ఆంధ్రజ్యోతి ప్రతినిధి,నల్లగొండ)/యాదాద్రి

బీఆర్‌ఎస్ అభ్యర్థులు ఖరారు

నల్లగొండ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సోదరుడు, కంచర్ల కృష్ణారెడ్డి తొలిసారిగా ప్రత్యక్ష ఎన్నికల బరిలో నిలబడుతున్నారు. కాంట్రాక్ట్ సంస్థ, వ్యాపారాలు నిర్వహిస్తూ సోదరుడు భూపాల్‌రెడ్డికి తెరవెనుక మద్దతుగా ఆయన ఇన్నాళ్లు రాజకీయాల్లో కొనసాగారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి టీడీపీ నుంచి క్రియాశీలక రాజకీయాల్లోకి రాగా, ఇప్పటి వరకు ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఈ లోకసభ ఎన్నికల్లో ఆయనే పోటీ చేయాలని పార్టీ అధినేత కేసీఆర్‌తో పాటు, మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి, కోరడంతో ఆయనకు టికెట్ దక్కింది.

భువనగిరిలో బీసీ నేత క్యామ మల్లేష్‌కు ఛాన్స్

భువనగిరి లోకసభ స్థానం నుంచి బీసీ వర్గనేత క్యామ మల్లేష్ యాదవ్‌కు టికెట్ ఇవ్వడం ద్వారా బలమైన పోటీకి బీఆర్‌ఎస్ తెరలేపింది. ఈ స్థానంలో ఇప్పటికే బీజేపీ అభ్యర్థిగా బీఆర్‌ఎస్ మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ పోటీలోకి దిగగా, మరో కీలక సామాజికవర్గానికి చెందిన మల్లేష్ యాదవ్‌ను బరిలో దింపడం ద్వారా బీఆర్‌ఎస్ వేడి పెంచినట్లయింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంకు చెందిన మల్లేష్ కాంగ్రెస్‌లో డీసీసీ అధ్యక్షుడిగా పనిచేశారు. 1984 నుంచి 1990లో ఎన్‌ఎస్‌యూఐలో వివిధ హోదాల్లో పనిచేశారు. 1992లో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా, 2013-18 వరకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా, ఏఐసీసీ సభ్యులుగా పనిచేశారు. 2014లో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో ఇబ్రహీంపట్నం టికెట్ కాంగ్రెస్ అధిష్ఠానం నిరాకరించింది. దీంతో కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వంపై తీవ్ర విమర్శలు చేసి పార్టీని వీడారు.

భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో?

ఉమ్మడి జిల్లాలోని రెండు సీట్లకు బీజేపీ, బీఆర్‌ఎస్ ఒక్కో స్థానంలో బీసీలకు, ఒక్కో స్థానంలో రెడ్డి సామాజిక వర్గ నేతలకు టికెట్లు కేటాయించగా, కాంగ్రెస్ నుంచి నల్లగొండ సీటు మాజీమంత్రి జానారెడ్డి తనయుడు కుందూరు రఘువీర్ రెడ్డిని ప్రకటించారు. భువనగిరి స్థానంలో ఆ పార్టీ ఎవరిని బరిలో దింపుతుందనే అంశం ఉత్కంఠ రేపుతోంది. ఈ సీటులో అధిష్ఠానం ఆదేశిస్తే తన సతీమణి లక్ష్మి పోటీ చేస్తారని మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ప్రకటిస్తుంటే, ఈ సీట్ ఆశిస్తూ పీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్‌రెడ్డి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. మరో వైపు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు అమిత్‌రెడ్డి అభ్యర్థిత్వం పైనా కాంగ్రెస్‌లో చర్చ సాగుతోంది. వీరితో పాటు బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, సినీ నటుడు అల్లు అర్జున్ మామ, ఉమ్మడి జిల్లాకి చెందిన కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి కూడా టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. బీసీ కోటలో పున్న కైలాష్ నేత, చనగని దయాకర్‌గౌడ్ తదితర నేతలు కూడా అధిష్ఠానంపై ఆశలు పెంచుకోగా, కాంగ్రెస్ ఎవరికి అవకాశం ఇస్తుందనే అంశం ఆసక్తి రేపుతోంది.

కంచర్ల కృష్ణారెడ్డి బయోడేటా..

గ్రామం: ఊరుమడ్ల	తల్లి: కౌసల్య
మండలం: చిట్యాల	భార్య: సులోచన
జిల్లా: నల్లగొండ	సంతానం: సమరసింహారెడ్డి
జననం : 10-05-1970	సోదరుడు: భూపాల్ రెడ్డి
తండ్రి: మల్లారెడ్డి	విద్యాభ్యాసం:ఎంఏ,ఎల్ఎల్‌బీ

క్యామ మల్లేష్ బయోడేటా

గ్రామం: శేరిగూడ	తండ్రి: పోచయ్య
మండలం: ఇబ్రహీం పట్నం	తల్లి: వెంకటమ్మ
జిల్లా : రంగారెడ్డి	భార్య: జంగమ్మ
వయసు : 45	సంతానం: ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు

ఓటు ప్రాధాన్యంపై అవగాహన

అదనపు కలెక్టర్ బీఎస్ లత



వాల్‌పోస్టర్‌లు, ఫ్లెక్సీలను ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్ బీఎస్.లత

సూర్యాపేట(కలెక్టరేట్), మార్చి 23: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఓటు ప్రాధాన్యంపై అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ బీఎస్ లత అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో ఓటు ఆవశ్యకత వాల్‌పోస్టర్‌లు, ఫ్లెక్సీలను ఆవిష్కరించి మాట్లాడారు. జిల్లాలో స్వీప్ కార్యక్రమాలు ఎక్కువగా చేపట్టాలన్నారు. జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో అర్హత ఉన్న ప్రతీ ఒక్కరు ఓటుహక్కు ఉపయోగించుకోవాలన్నారు. ఓటుహక్కుపై ముమ్మర చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టరేట్ మందిరంలో బ్యాంక్ ట్రాన్సక్షన్ మానిటరింగ్ సెల్‌ను ఎల్‌డీఎం బాపూజీ, జడ్పీ సీఈవో అప్పారావు, డీఆర్‌డీవో మధుసూధన్‌రాజులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏవో సుదర్శన్‌రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు శ్రీనివాసరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

రెన్యూవల్ చేయకపోతే ఆస్పత్రి సీజ్

డీఎంహెచ్‌వో కోటాచలం



ల్యాబ్ సీజ్ చేస్తున్న డీఎంహెచ్‌వో

కోదాడ, మార్చి 23: లైసెన్స్ రెన్యూవల్ చేయకపోతే ఆస్పత్రులను సీజ్‌చేస్తామని డీఎంహెచ్‌వో కోటాచలం అన్నారు. శనివారంలో పట్టణంలో పలు ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ నిర్వహించారు. లైసెన్స్ రెన్యూవల్ చేయని వసంతి ఆర్థోపెడిక్ ఆస్పత్రిలోని ల్యాబ్, ఫిజియోథెరపీ, ఎక్స్‌రేల్యాబ్‌లను సీజ్‌చేశారు. అనంతరం సుమతి ఆస్పత్రిలోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఆస్పత్రిలో ల్యాబ్‌కు సంబంధించి క్వాలీఫైడ్ టెక్నీషియన్, మెడికల్ దుకాణాలలో ఫార్మసిస్టు ఉండాలని నిర్వాహకులకు సూచించారు. జిల్లాలో సాధారణ ప్రసవాలు చేయకుండా, సిజేరియన్ ఎక్కువగా చేస్తున్న 11ఆస్పత్రులను గుర్తించి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.అదే విధంగా స్కానింగ్ సెంటర్‌లలో లింగనిర్ధారణ పరీక్షలు చేస్తే లైసెన్స్‌లు రద్దు చేస్తామన్నారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్‌వో నిరంజన్, వీరయ్య, వెంకటరమణ, అంజయ్యలు ఉన్నారు.

రైతులు పశు సంపదను కాపాడుకోవాలి

జిల్లా అధికారి కుమారస్వామి

నడిగూడెం, మార్చి 23: రైతులు పశువులకు వ్యాధులు సోకకుండా గాలికుంటు టీకాలు వేయించుకొని పశుసంపదను కాపాడుకోవాలని పశు, వైద్య సంవర్ధక శాఖ జిల్లా అధికారి ఎ.కుమారస్వామి అన్నారు. నడిగూడెం పశు వైద్యశాలను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి వైద్యశాలలో సౌకర్యాలను తెలుసుకొని అనంతరం విలేకర్లతో మాట్లాడారు.

ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 14వరకు నిర్వహిస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను అన్ని మూగ జీవాలకు తప్పని సరిగా వేయించాలన్నారు. అనంతరం వైద్యశాల చుట్టూ ప్రహరీ నిర్మాణానికి, మరుగుదొడ్లు, ఇతర మరమ్మతులను త్వరగా పూర్తి చేసేలా చూడాలని ఎంపీపీ జ్యోతిని కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పెంటయ్య, మండల పశు వైద్యాధికారి పి.అఖిల, సిరిపురం వైద్యాధికారి రవికుమార్ పాల్గొన్నారు.

పైపులైన్ల లీకేజీలు లేకుండా చూడాలి

పెన్‌పహాడ్, మార్చి 23: మండలంలో వేసవి కాలం సమీపిస్తున్న నైపథ్యంలో అన్ని గ్రామాల్లో తాగునీటి పైపులైన్ల లీకేజీలు లేకుండా చూడాలని డీపీవో సురేష్ కుమార్ అన్నారు. శనివారం పెన్‌పహాడ్ మండలకేంద్రంలో తాగునీటి సరఫరాకు కలుగుతున్న ఇబ్బందులను నేరుగా పరిశీలించి, పైపులైన్ల వద్ద లీకేజీలను గ్రామపంచాయతీ సిబ్బందితో మరమ్మతు చేయించారు. తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి కంప్యూటర్ ఆపరేటర్ల పనితీరును పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్‌రావు, పంచాయతీ కార్యదర్శి శివనాయక్ పాల్గొన్నారు.

తాగు నీటి ఎద్దడి లేకుండా చూడాలి

కలెక్టర్ ఎస్.వెంకట్రావ్



ఇమాంపేట నీటిశుద్ధి కేంద్రంలో నీటి సరఫరా వివరాలను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

సూర్యాపేటరూరల్, మార్చి 23: ఎండాకాలంలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఇమాంపేట నీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించారు. ప్లాంట్‌లో డీఈ రాజేందర్ అందుబాటులో లేకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. జిల్లాలోని చందుపట్ల, చిల్పకుంట్ల, ఇమాంపేట ద్వారా తాగునీటి సరఫరా జరుగుతున్న తీరును ఏఈ జనార్దన్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సమస్య నివారణకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. ప్రతీ మండలం, ప్రతీ మునిసిపాలిటీకి ఒకరు చొప్పున జిల్లా అధికారులతో కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కమిటీలు ఆయా గ్రామాల్లో పర్యటించి తాగునీటి తీవ్రతను గుర్తించి ఎప్పటికప్పుడు నివేదికలు అందిస్తారని తెలిపారు. ప్రతీ గురువారం జిల్లా స్థాయిలో సమావేశం ఉంటుందన్నారు. పాలేరు నుంచి చందుపట్ల, చిల్పకుంట్ల ద్వారా మునిసిపాలిటీ, ఆయా మండలాలకు తాగునీటి సరఫరా సజావుగా సాగుతుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్యాంసుందర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

పనులను వేగవంతం చేయాలి

ఆటోనగర్ ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ వెంకట్రావ్ అన్నారు. మండల పరిధిలోని ఇమాంపేటలోగల ఆటోనగర్, ఇండస్ట్రియల్ పార్కుకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోనగర్‌కు ఇప్పటికే కొంత భూమిని కేటాయించామని, ఇండస్ట్రియల్ పార్కుకోసం కొంత భూమిని రైతుల నుంచి సేకరించాల్సి ఉండగా రైతులు కోర్టును ఆశ్రయించడంతో పనులు ఆలస్యమయ్యాయని చెప్పారు. కోర్టులో ఉన్న భూములకు కౌంటర్ ఫైల్ చేయాలని ఆర్డీవోను ఆదేశించినట్లు తెలిపారు.

పెన్‌పహాడ్: పెన్‌పహాడ్ మండల కేంద్రంలోని జడ్పీ, ప్రైమరీ హైస్కూల్‌లో నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్ష కేంద్రాలను శనివారం కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలోని 67 పరీక్షకేంద్రాలకు 67 మందిని స్పెషల్ ఆఫీసర్లను నియమించినట్లు తెలిపారు. అనంతరం లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో డీఈవో బి.వెంకన్న, తహసీల్దార్ మహేందర్ రెడ్డి, చీఫ్ సూపరింటెండెంట్ బీఎస్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

మోదీకి జేబు సంస్థగా ఈడీ

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

సూర్యాపేట సిటీ, మార్చి 23: దేశ ప్రధాని నరేంద్ర మోదీకి జేబు సంస్థగా ఈడీ, ఏటీఎం కార్డుగా కార్పొరేట్ కంపెనీలు మారాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లాకేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి భయంతోనే బీజేపీ ప్రభుత్వం, నరేంద్ర మోదీ తమ చేతుల్లో ఉన్న నిఘా సంస్థలను ఉసిగొలిపి అనేక దాడులు, తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి అనేది కూడా చూడకుండా కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలపై కక్షగట్టి, గవర్నర్ల ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలు సాగకుండా అడ్డపడుతూ, ఆటంక పరుస్తున్నారన్నారు. ఇండియా కూటమిని పూర్తిగా బలహీనపరచాలనే ఉద్దేశంలో భాగంగా రకరకాల ఎత్తులు వేస్తున్నారన్నారు. ప్రజలకు అవసరం లేని విధానాలను తీసుకొచ్చి బలవంతంగా రుద్దుతుందన్నారు. రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలు, అడ్డూ అదుపు లేకుండా అధిక ధరలు పెంచుతూ దేశాన్ని అప్పుల పాలు చేస్తున్నారన్నారు. ప్రజల ఆస్తులను అమ్మటం, ప్రజల సంపద మొత్తం కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నారన్నారు. దేశంలో మరోసారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చివేస్తామని బీజేపీ నేతలు ప్రకటనలు చేస్తున్నారన్నారు. రాజ్యాంగాన్ని మారుస్తానని ప్రకటించిన బీజేపీని రానున్న ఎన్నికల్లో ఓడించాలన్నారు. భువనగిరి పార్లమెంటు నుంచి సీపీఎం పోటీ చేస్తుందన్నారు. మిగతా స్థానాల విషయంలో ఆలోచించి నిర్ణయం ప్రకటిస్తామన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లావ్యాప్తంగా తీవ్ర కరువు పరిస్థితి నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సైదులు,వెంకటేశ్వర్‌రావు, గోపి పాల్గొన్నారు.

పిల్లలమర్రిలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



పిల్లలమర్రిలో హోమం నిర్వహిస్తున్న అర్చకులు

సూర్యాపేటరూరల్, మార్చి 23: సూర్యాపేట మునిసిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీచెన్న కేశవ స్వామి దేవాలయంలో శనివారం నాలుగో రోజు బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. యజ్ఞచార్యులు మరికంటి వరదాచార్యుల ఆద్వర్యంలో నూత్తందారి చాత్తుమరై, విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, హోమం, నిత్యపూర్ణాహుతి, కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో చైర్మన్‌రాజబాబురెడ్డి,వంశపారపర్య ధర్మకర్త హరిప్రసాద్‌రావు, అర్చకులు ముడుంబై రఘువరణ్ ఆచార్యులు, దరూరి రఘవాచార్యులు, గోమఠం రాఘవాచార్యులు, డైరక్టర్లు కృష్ణయ్య, మల్లికార్జున్, జానయ్య, సైదమ్మ, శంకర్‌పాల్గొన్నారు.

నేటి నుంచి వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు

కోదాడ రూరల్: మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలోగల ప్రాచీన శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వార్షిక కల్యాణ బ్రహ్మోత్సవాలు ఈ నెల 24 నుంచి 30 వరకు ఏడు రోజుల పాటు వైభవంగా కొనసాగనున్నాయి. ఇందుకు సంబంధించిన కరపత్రికలు, గోడ పత్రికలను శనివారం దేవాలయంలో ఆవిష్కరించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 24న దీక్షాధారణ, దేవతాహ్వానం, 25న ధ్వజారోహణ, గరుడ ముద్దలు, బలిహరణ, స్వామివారి కల్యాణ మహోత్సవం వైభవంగా జరుగుతాయని ఆలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు తెలిపారు. 26న ఉదయం సుదర్శన నారసింహ హోమం, 27న స్వామి వారి గరుడ వాహన సేవ, 28న హనుమాన్ చాలీసా పారాయణం, 30న రాత్రి పవళింపు సేవ, భజనా కార్యక్రమం జరుగుతాయన్నారు. కార్యక్రమంలో విష్ణువర్ధనాచార్య, లిక్కి వెంకటయ్య, నందుల లక్ష్మీనరసింహశాస్త్రి, యాదా హనుమంతరావు, గుండపునేని ప్రభాకరరావు, కాసాని పుల్లయ్య పాల్గొన్నారు.

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

సంగీత ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00	ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
శివశక్తి ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00	శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.00,6.00,9.00
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00	శ్రీసాయిరాం 70ఎంఎం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,11.45,2.30,8.00,10.00	జిఎస్ఎమ్ - మదీనగూడ 10.20,1.30,4.40,7.50,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.00,1.05,4.10,7.15,10.20
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.35,1.20,4.00,7.30,10.30	నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.00,1.10,4.20,7.30,10.40	సినిమాస్ - బాలానగర్ 10.00,1.05,4.10,7.15,10.20
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.20,1.30,4.40,7.50,11.00	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.00,1.10,4.20,7.30,10.40	సినిమాస్ - చందానగర్ 10.00,1.05,4.10,7.15,10.20
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.10,4.20,7.30,10.40	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.30,1.35,4.40,7.45,10.50	సినీటౌన్ - మియాపూర్ 10.20,1.25,4.30,7.35,10.40
అర్.కె. - బంజారాహిల్స్ 10.20,1.30,4.40,7.50,11.00	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,1.35,4.40,7.45,10.50	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.20,1.25,4.30,7.35,10.40
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00,1.10,4.20,7.30,10.40	మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.05,4.10,7.15,10.20	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30,1.30,7.30,10.30
గలేరియా - పంజాగుట్ట 10.05,1.10,4.20,7.30,10.40	సుధా - శాలిబండ 11.00,2.05,5.10,8.15,11.20	మూవీటైమ్ - అమీర్‌పేట 10.00,1.00,4.00,7.00,10.00
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.20,1.30,4.40,7.50,11.00	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,1.05,4.10,7.15,10.20	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 9.00,11.45,2.30,5.15,8.00,10.55
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.10,1.20,4.30,7.40,10.50	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.35,1.30,4.30,7.30,10.30	స్కై మాల్ - సనత్‌నగర్ 11.00,4.00,10.00
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.00,1.10,4.20,7.30,10.40	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.50,1.45,4.40,7.35,10.30	టివోలి - సికింద్రాబాద్ 10.50,1.45,4.40,7.40,10.40
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.10,1.20,4.30,7.40,10.50	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45,1.40,4.35,7.30,10.25	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,1.50,4.45,7.30,10.35
అట్రియమ్ - గచ్చిబౌలి 10.20,1.30,4.40,7.50,11.00	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.45,1.40,4.35,7.30,10.25	లక్ష్మీకళ - మూసాపేట్ 2.30,9.30
ఎస్2 నోము - మల్లాపూర్ 10.10,1.20,4.30,7.40,10.50	ఏషియన్ రాధిక - కాప్రా 10.45,1.40,4.35,7.30,10.25	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.10,1.20,4.30,7.40,10.50	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.50,1.45,4.40,7.35,10.30	షా షహెన్‌షా - చింతల్ 11.15,2.30,6.15,9.30
ఎం.పి మాల్ - కాచిగూడ 10.00,1.10,4.20,7.30,10.40	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50,1.45,4.40,7.35,10.30	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.30,1.30,4.30,7.30,10.30
		జె.పి.సినిమాస్ - చందానగర్ 10.45,1.40,4.35,7.30,10.25

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 11.00,6.00,9.00	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.30	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
తారాకరామ 70ఎంఎం - కాచిగూడ 11.00,2.00,6.00,9.00	గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30	SV సినీస్క్వేర్ 70 - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి	శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ	BR హైటెక్ - మాదాపూర్

ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
అర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీటౌన్ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 నోము - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	స్కై మాల్ - సనత్‌నగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా - చింతల్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మంత్రామాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ	జె.పి.సినిమాస్ - చందానగర్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మరియు మీ అభిమాన థియేటర్లలో

విజయవంతమైన 2వ వారం

వెండి తెరపై ఘన చరిత్ర సృష్టిస్తున్న గత చరిత్ర
బాక్సాఫీస్ దగ్గర విజయపథంగా దూసుకుపోతున్న



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

BHUVANESHWARI PICTURES

ఏప్రిల్ 6న బ్రహ్మాండమైన విడుదల



ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ప్రసాద్స్ నెక్లెస్ రోడ్ | AMB గచ్చిబౌలి రోడ్ | టివోలి
ఏషియన్ సినీమార్ట్ ఆర్.సి.పురం | ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్

PVR: ఫోరంమాల్ - కూకట్‌పల్లి, సెంట్రల్ - పంజాగుట్ట, ఇన్‌ఆర్బిట్ - మాదాపూర్, ఎల్&టి - పంజాగుట్ట, ఐకాన్ - మాదాపూర్, ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌల్లి, అట్రియమ్ - గచ్చిబౌల్లి, ఆర్.కె - బంజారాహిల్స్, ముసారాంబాగ్, ఎర్రమంజిల్, ఎస్2 - మల్లాపూర్

INOX: జివికె - బంజారాహిల్స్, ఎంపి మాల్ - కాచిగూడ, జిఎస్ఎమ్ - మదీనాగూడ, నెక్లస్ - కావాడిగూడ

MIRAJ CINEMAS: శాలిని శివాని - కొత్తపేట, ఎ2ఎ సెంట్రల్‌మాల్ - బాలానగర్, సినీటౌన్ - మియాపూర్, రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి, గీత - చందానగర్

Cinépolis: సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి, డిఎస్ఎల్ - ఉప్పల్, మంత్రా - అత్తాపూర్, సుధ - శాలిబండ

ASIAN: రాధిక - కాప్రా, సినీస్క్వేర్ - ఉప్పల్, ఎమ్ క్యూబ్ - అత్తాపూర్, సినీప్లానెట్ - కోంపల్లి, శివగంగ - గడియన్నారం, స్వప్న - కాటెదాన్, ఎంజేఆర్ ముక్తా ఎ2 - నారపల్లి

షాహెన్‌షా చింతల్ | మల్టీప్లెక్స్ విజయలక్ష్మి | ప్లాటినమ్ మూవీ గచ్చిబౌల్లి
తాళ్ళూరి థియేటర్స్ ఇసిఐఎల్ ఎక్స్ రోడ్స్ | జిపిఆర్ కూకట్‌పల్లి

SBK FILMS - 9849761038/9652052424

ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ | ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

విజయవంతమైన 3వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.15,6.00,9.15

ఈ నెల 27న గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ బర్త్ డే సందర్భంగా



మీ అభిమాన థియేటర్లలో



నేడే చూడండి
సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,6.00,9.00



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00


లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.15am

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.20am	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00am
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.35am	సినిమాస్ - చందానగర్ 4.40pm
ఎస్2 నోము - మల్లాపూర్ 1.05pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 3.45pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 7.15pm

శ్రీదేవి - హన్మకొండ	హరిహర 70 - జమ్మికుంట	వెంకటరమణ 70 - జడ్చర్ల
సత్య 70ఎంఎం - సూర్యాపేట	తిరుమల 70 - కరీంనగర్	పరమేశ్వరి 70 - కొత్తగూడెం
సత్యలక్ష్మి 70ఎంఎం - అచ్చంపేట	శ్రీదేవి 70ఎంఎం - కొత్తకోట	వాసవి 70ఎంఎం ఎ/సి - వైరా

కళారత్న మూవీస్ 7815971127/ 9848028739

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.00pm
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.15am

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.25pm	జిఎస్ఎమ్ - మదీనగూడ 1.30pm
ఎస్2నోము - మల్లాపూర్ 1.15pm	నెక్లెస్ సత్య - కవాడిగూడ 4.15pm

శ్రీకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00

ఎస్2 - వరంగల్	శివ సాయి 70ఎ/సి - విజా	నేషనల్ 70 ఎ/సి - కల్వకుర్తి	శ్రీనివాస 70 - హుజూర్‌నగర్
వెంకటేశ్వర 70 - కరీంనగర్	వేణుమాల్ - నిజామాబాద్	రామా 70ఎంఎం - వనపర్తి	వెంకటరమణ 70 - జడ్చర్ల
సాయిరాం 70 - ఖమ్మం	నటరాజ్ 70 - నిజామాబాద్	సినీప్లెక్స్ 70ఎంఎం - నల్గొండ	సాయిబాబా 70 - శంకర్‌పల్లి
పరమేశ్వరి 70 - కొత్తగూడెం	వెంకటేశ్వర - మెహబూబ్‌నగర్	మ్యాక్స్‌అశోక 70 - గోదావరిఖని	కాకతీయ 70 - పరకాల
శ్రీనివాస 70 - వర్ధన్నపేట	భవాని 70 ఎ/సి - కొత్తకోట	భద్రాద్రి 70 - భువనగిరి	శ్రీనివాస 70 - జగిత్యాల
			సూర్య క.మం - నెక్కొండ

NTR CINEMAS 9030161717

SUPER HIT నేడే చూడండి



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.30am	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 6.05pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 4.15pm	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 7.15pm
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 8.00pm	సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.15,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.30pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.15pm
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 3.20pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.30,7.15
గలేరియా - పంజాగుట్ట 1.50pm	ఏషియన్ రాధిక - కాప్రా 4.30pm
ఐకాన్ - హైటెక్‌సిటీ 5.10pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.15pm
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 4.50pm	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 8.10pm
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 5.45pm	సినిమాస్ - బాలానగర్ 8.10pm
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 7.40pm	సినిమాస్ - చందానగర్ 8.10pm
అట్రియమ్ - గచ్చిబౌలి 4.50pm	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.15,7.15
ఎస్2 నోము - మల్లాపూర్ 7.15pm	మూవీటైమ్ - అమీర్‌పేట 8.00pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 4.30pm	స్కై మాల్ - సనత్‌నగర్ 5.00pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.50pm	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 6.15pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 2.00pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.50,7.30
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 4.55pm	

ఎస్2 - వరంగల్	శ్రీనివాస 70 - కరీంనగర్	వేణుమాల్ - నిజామాబాద్	జె.ఆర్ మాల్ - ఆర్మూర్
శ్రీదేవి మాల్ - హన్మకొండ	తిరుమల - సూర్యాపేట్	గీతా - నిజామాబాద్	మిరాజ్ సినిమాస్ - రాయచూర్

DISTRIBUTION BY PVR INOX PICTURES

యాదగిరికొండపై భక్తుల కోలాహలం



ఆలయంలో నిత్య కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

భువనగిరి అర్బన్, మార్చి 23: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి పుణ్యక్షేత్రంలో శనివారం యాత్రజనుల, పూజల కోలాహలం నెలకొంది. ఇష్టదైవాల దర్శనార్థం భక్తజనులు అధిక సంఖ్యలో ఇక్కడకు తరలివచ్చారు. సుప్రభాత సేవతో స్వయంభువులను మేల్కొలిపిన ఆచార్యులు పంచామృతాలతో అభిషేకించి, తులసీ దళాలతో అర్చించారు. ప్రాకార మండపంలో సుదర్శన హోమం, నిత్య కల్యాణోత్సవం ఆగమశాస్త్రరీతిలో వైభవంగా చేపట్టారు. తీర్థజనులతో కొండపైన ఉభయ దర్శన క్యూలైన్లు, ప్రధానాలయం, ప్రసాద విక్రయశాల, తి రువీధులు, ఘాట్‌రోడ్డుతో పాటు కొండకింద కల్యాణకట్ట లక్ష్మీపుష్కరిణి తదిత ర ప్రాంతాలు సందడిగా మారాయి. అధిక సంఖ్యలో భక్తులు వాహనాలపై రా వడంతో కొండపైన, కింద పార్కింగ్ ప్రదేశాలు నిండిపోయాయి. సుమారు 20 వేల మంది భక్తులు నృసింహుడిని దర్శించుకోగా ధర్మదర్శనానికి రెండు గంట లు, ప్రత్యేక దర్శనానికి గంట సమయం పట్టిందని అధికారులు తెలిపారు. ఆల య ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.38,03,491 ఆదాయం సమకూరిన ట్లు ఈవో భాస్కర్‌రావు తెలిపారు. పాతగుట్ట ఆలయంలో స్వయంభువులకు నిత్యకైంకర్యాలు సంప్రదాయరీతిలో కొనసాగాయి. ఆలయంలో సాయంత్రం వెండి జోడు సేవలు, సహస్రనామార్చనలు శాస్త్రోక్తంగా జరిగాయి. ప్రధానాలయానికి అనుబంధంగా కొనసాగుతున్న శివాలయంలో పర్వతవర్ధిని రామలింగేశ్వరస్వామి వారికి, మహామండపంలో స్ఫటికమూర్తులకు నిత్యారాధనలు, యాగశాలలో నిత్య రుద్రహవన పూజలు శైవాగమ పద్ధతిలో కొనసాగాయి.



దర్శన క్యూలైన్లలో దేవదేవుడి దర్శనానికి వెళుతున్న భక్తులు

‘ఎల్‌ఆర్‌ఎస్’ కోసం నిరీక్షణ

- మూడేళ్లుగా ఎదురుచూస్తున్న ప్లాట్ల యజమానులు
- ప్రభుత్వ తాజా నిర్ణయంతో క్రమబద్ధీకరణపై ఆశలు



యాదాద్రి, మార్చి23 (ఆంధ్రజ్యోతి): లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్‌ఆర్‌ఎస్) దరఖాస్తులపై ప్రభుత్వం ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. మూడేళ్ల కిత్రం దరఖాస్తు చేసుకున్న వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారులకు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 2020సంవత్సరంలో స్వీకరించిన దరఖాస్తులకు సంబంధించిన లేఅవుట్‌లను క్రమబద్ధీకరణ చేసుకునే అవకాశం కల్పించేందుకు చర్యలు చేపట్టింది. దీంతో అక్రమ లేఅవుట్‌లలో ప్లాట్లను కొనుగోలు చేసిన యజమానుల్లో ఆశలు చిగురించాయి. గతంలో రూ.1000 చెల్లించి ఆన్‌లైన్ ద్వారా ఎల్‌ఆర్‌ఎస్‌కు దరఖాస్తు చేసుకున్నారు. అయితే హెచ్ఎండీఏ, రెవెన్యూ, పంచాయతీ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి, వీటిని క్రమబద్ధీకరించాలని యోచించింది. అయితే ఎల్‌ఆర్‌ఎస్ క్రమబద్ధీకరణపై న్యాయస్థానాల్లో వ్యాజ్యాలు దాఖలుకావడంతో గత ప్రభుత్వం ఈ ప్రక్రియను నిలిపివేసింది. తాజాగా ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్ పథకం కింద దరఖాస్తు చేసుకున్న వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంది. అయితే ఎల్‌ఆర్‌ఎస్‌పై మార్గదర్శకాలు, నిబంధనలు విడుదల చేయాల్సి ఉంది. జిల్లాలో మొత్తం 421 గ్రామపంచాయతీలు, ఆరు మునిసిపాలిటీలున్నాయి. జిల్లాలో పలు ప్రాంతాలు హెచ్ఎండీఏ, వైటీడీఏ, డీటీసీపీల పరిధిలో లేఅవుట్‌లకు అనుమతులు పొందుతున్నారు. జిల్లా నగరానికి చేరువలో ఉండటంతో ఇన్వెస్ట్‌మెంట్(పెట్టుబడి) కింద ప్రజలు పెద్దఎత్తున ఇళ్ల స్థలాలను కొనుగోలుచేశారు. అయితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏదైనా లేఅవుట్, వెంచర్‌ను రూపొందించాలంటే విధిగా హెచ్ఎండీఏ, వైటీడీఏ, డీటీసీపీల నుంచి సాంకేతికంగా అనుమతి తీసుకోవాలి.అయితే స్థానికంగా ఉన్న వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి అమాయక ప్రజలను నమ్మించి అక్రమ లేఅవుట్లలో ప్లాట్లను విక్రయించారు. భూతల స్వర్గాన్ని చూపుతు రూపొందించిన బ్రోచర్లను చూసి చాలామంది అక్రమ లేఅవుట్‌లలో ప్లాట్లను కొనుగోలు చేశారు. ప్లాట్లు కొనుగోలు చేసేంత వరకు కూడా అన్ని అనుమతులు ఉన్నాయని, నమ్మించి వెంచర్ల యజమానులు ప్రజలను మోసగించి వ్యాపారం చేశారు. జిల్లాలో ఎల్‌ఆర్‌ఎస్ కింద మొత్తం 702 అక్రమ లేఅవుట్‌లో 1,56,999 దరఖాస్తులు అందాయి. దేవాదాయ,వక్ఫ్, ప్రభుత్వ, కోర్టు ఆదేశాలు ఉన్న భూములు మినహా ఇతర లేఅవుట్‌లను క్రమబద్ధీకరించనున్నారు. వీటన్నింటినీ క్రమబద్ధీకరించి, తమకు న్యాయం చేయాలని ప్లాట్ల యజమానులు కోరుతున్నారు. తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఊరట లభించనుంది.

జిల్లాలోని అడ్డగూడూరు మండలంలో 4 అక్రమ లేఅవుట్‌లలో 198 మంది ఎల్‌ఆర్‌ఎస్‌కోసం దరఖాస్తు చేసుకున్నారు. అదేవిధంగా ఆలేరులో 41 లేఅవుట్లలో 6984 దరఖాస్తులు, ఆత్మకూరులో ఎనిమిది లేఅవుట్‌లలో 1,287, భువనగిరిలో 163 లేఅవుట్‌లలో 32,265, బీబీనగర్‌లో 99లేఅవుట్‌లలో 25,125, బొమ్మలరామారంలో 21లేఅవుట్‌లలో 3084, చౌటుప్పల్‌లో 40లేఅవుట్‌లలో 13,324, గుండాలలో 3 లేఅవుట్‌లలో 282, మొటకొండూరులో 26లేఅవుట్‌లలో 9808, మోత్కురులో 2లేఅవుట్‌లలో 204, నారాయణపూర్‌లో 7లేఅవుట్‌లలో 3599, పోచంపల్లిలో 24లేఅవుట్‌లలో 6270, రాజపేటలో 29లేఅవుట్‌లలో 5931, రామన్నపేటలో 8లేఅవుట్‌లలో 2005, తుర్కపల్లిలో 18లేఅవుట్‌లలో 1923, వలిగొండలో 7లేఅవుట్‌లలో 2910, యాదగిరిగుట్టలో 202లేఅవుట్‌లలో 41,800దరఖాస్తులు అందాయి. ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదలైతేనే ఈ ప్లాట్లు క్రమబద్ధీకరణ కానున్నాయి.

జిల్లాలో 702 అక్రమ లేఅవుట్లు

జిల్లా హైదరాబాద్‌కు దగ్గరగా ఉండటంతోపాటు యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయ పునరుద్ధరణకు శ్రీకారం చుట్టడంతో ఈ ప్రాంతంతో రియల్‌ఎస్టేట్ వ్యాపారం మూడుపువ్వులు ఆరు కాయలు అన్న చందంగా వెలుగొందింది. రియల్ వ్యాపారం జోరుగా సాగడంతో ఈ ప్రాంతంలోని నగరశివారులోనే కాకుండా మారుమూల ప్రాంతాల్లోని గ్రామాల్లో సైతం పెద్దఎత్తున నూతనంగా వెంచర్లు వెలిశాయి. ఇదే అదనుగా పలువురు వ్యాపారులు అక్రమ లేఅవుట్లకు తెరలేపారు. హెచ్ఎండీఏ, వైటీడీఏ, డీటీసీపీ నిబంధనలు ఉల్లంఘించి...గ్రామపంచాయతీల నుంచి పాత సర్పంచుల కాలంలో లేఅవుట్ అనుమతి తీసుకుని, ప్లాట్లను విక్రయించారు. జిల్లాలో మొత్తం 702 అక్రమంగా లేఅవుట్లు రూపొందించి ప్లాట్లను విక్రయించారు. జిల్లాలోని యాదగిరిగుట్ట, భువనగిరి, బీబీనగర్ మండలాల్లో అత్యధికంగా అక్రమ లేఅవుట్లు చేశారు. అయితే ప్రభుత్వం 2020లో అక్రమ లేఅవుట్లను క్రమబద్ధీకరణకు అవకాశం ఇవ్వడంతో జిల్లాలో మొత్తం 1,56,999 మంది దరఖాస్తు చేసుకున్నారు.

ఎల్‌ఆర్‌ఎస్ ఉంటేనే ఇంటి నిర్మాణ అనుమతులు

స్థిరాస్థిని కొనుగోలు చేసిన ప్లాట్ల యజమానులు ఇళ్లు కట్టుకోవాలన్న, ఇంటిపై రుణాలు తీసుకోవాలన్న నిబంధనల ఎల్‌ఆర్‌ఎస్ ఉంటేనే రుణాలు బ్యాంకులు రుణాలు ఇస్తాయి. చాలామంది ప్లాట్ల యజమానులు తమ స్థిరాస్థిని పత్రాల ఆధారంగా రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆశ్రయిస్తే... ఎల్‌ఆర్‌ఎస్ తప్పనిసరి అనే సమాధానం వస్తుంది. దీంతో తాము కొనుగోలు చేసిన ప్లాట్లు అక్రమ లేఅవుట్లలోనివని యజమాననులు గుర్తించారు. దీంతో ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్ కింద ఇళ్లస్థలాలను క్రమబద్ధీకరించాలని కోరుతున్నారు.

డెంగీతో మంచంపట్టిన ధర్మాపురం



పెన్‌పహాడ్ మండలం ధర్మా పురం గ్రామంలో డెంగీతో మంచానికి పరిమితమైన గుండు అనుసూర్య

పెన్‌పహాడ్, మార్చి 23: సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలం ధర్మాపురం గ్రామస్థులు డెంగీ బారిన పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో ఇప్పటికే ఐదుగురిని గుర్తించగా, మరికొంత మంది జ్వరం, ఒళ్లు నొప్పులతో బాధపడుతున్నారు. అయినప్పటికీ ప్రభుత్వ వైద్యులు పట్టించుకోవడం లేదని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. గ్రామానికి చెందిన గుండు రామన్న, గుండు అనసూర్య, సాలం వీరమ్మ, సాలం అంజయ్య, గండు సోమమ్మలకు 12 రోజులుగా విపరీతమైన జ్వారం, వాంతులు, విరేచనాలు, కాళ్లు, చేతులు లాగడం, నీరసం, తలనొప్పివంటి లక్షణాలతో మంచంపట్టారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పట్టించుకోకపోవడంతో సూర్యాపేట, కోదాడలోని ప్రైవేట్ ఆసుపత్రుల్లో కుటుంబ సభ్యులు చేర్పించారు. వారికి డెంగీ ఫీవర్ (రక్తకణాలు పడిపోయినట్లు) పరీక్షలు నిర్వహించిన రిపోర్టులో వచ్చినట్లు వైద్యులు నిర్ధారించారని బాధితుల కుటుంబ సభ్యులు తెలిపారు. చికిత్స పొందుతున్నా పూర్తిగా ఆరోగ్యం కుదుటపడలేదంటున్నారు. గుండు రామయ్య జ్వరం ముదిరి, కామెర్లు అయ్యాయని, కిడ్నీలకు ఇన్‌ఫెక్షన్ వచ్చిందని వైద్యులు చెప్పారని కుటుంబ సభ్యులు తెలిపారు. నిరంతరం ఎక్కిళ్లతో బాధపడుతున్నాడని వైద్యం కోసం రూ.1లక్ష వెచ్చించినా తగ్గకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. గండు అనుసూర్యమ్మ పరిస్థితి కూడా ఇదేనని కుటుంబ సభ్యులు బాధను వ్యక్తం చేశారు. గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలని గ్రామస్థులు కోరారు. గ్రామంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి, వైద్య పరీక్షలు నిర్వహించాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగా పెన్‌పహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు స్రవంతిని వివరణ కోరగా రోగులను జనరల్ ఆసుపత్రికి తరలించి, పరీక్షలు నిర్వహించి, మెరుగైన వైద్యం అందించడానికి కృషి చేస్తామన్నారు.

పవన్‌కల్యాణ్‌లా నేను ప్యాకేజీ స్టార్‌ను కాదు

- పవన్‌కల్యాణ్‌లా నేను ప్యాకేజీ స్టార్‌ను కాదు
- ప్రజాశాంతి పార్టీ అధినేత కేఏ పాల్



జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతున్న కేఏ పాల్

నల్లగొండటౌన్, మార్చి 23: నేను పవన్‌కల్యాణ్‌లా ప్యాకేజీ స్టార్‌ను కాదు.. తప్పు చేసిన ఎవరినీ వదలను... వారి మీద జంప్ చేస్తా... మెఘా కృష్ణారెడ్డి, మాజీ మంత్రి మల్లారెడ్డి అక్రమంగా సంపాదించింది ప్రజలకు పంచితేనే క్షమిస్తానని, లేదంటే శపిస్తానని ప్రజాశాంతి పార్టీ అధినేత కేఏ పాల్ అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ఎన్నో అక్రమాలు జరిగాయని, దానిపై విచారణ చేపట్టకుండా వేయి కోట్లతో మెఘా కృష్ణారెడ్డి ఏసీబీ ఎంక్వయిరీ రాకుండా డీల్ చేసుకున్నారని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి ఎంక్వయిరీ వేయకుండా అర్ధరాత్రి డీల్ కుదుర్చుకున్నారంటూ ఆరోపించారు. మాజీ మంత్రి మల్లారెడ్డి కూడా వేల కోట్లు అక్రమంగా సంపాదించారని, అక్రమంగా సంపాదించింది పేదలకు పంచితే క్షమిస్తానని లేకపోతే శపిస్తానని అన్నారు. తాను గతంలో బీఆర్‌ఎస్, బీజేపీలను శపిస్తే అవి భూస్థాపితం అయిపోయాయని పేర్కొన్నారు. నల్లగొండలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని, అంతా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలుకు నోచుకోలేదని, వంద రోజులు దాటినా వంద రూపాయల పని కాలేదని విమర్శించారు. తాగునీటికి కూడా ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఏర్పడిందని అన్నారు. మంచినీరు కొనుగోలుచేసి తాగాల్సి వస్తోందని విమర్శించారు. అప్పుడు కేసీఆర్, ఇప్పుడు రేవంత్‌కు కూడా చెప్పినా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ప్రభుత్వం రైతుబంధు, రుణమాఫీ ఇవ్వలేదని, రైతుబంధు డబ్బులు పొంగులేటికి ఇచ్చారన్న విషయంపై విచారించాలన్నారు. బీఆర్‌ఎస్ భూస్థాపితం అవుతుందని, చెప్పినా ఎవరూ నమ్మలేదని ఇప్పుడు జరిగిందన్నారు. బండి సంజయ్, అరవింద్‌లు 100సీట్లు వస్తాయని డబ్బాలు కొట్టుకున్నారని, వారి డబ్బాలను ప్రజలు నమ్మలేదన్నారు. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఏక్‌నాథ్ షిండేలా అవుతారని, ప్రభుత్వం కూలిపోతుందనే చర్చ జరుగుతోందని, ఇది సరైందికాదన్నారు. చాలా రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కూలుస్తామంటున్నారని ఇది సరికాదన్నారు. అవినీతి పేర ప్రతిపక్షాలను జైళ్లకు పంపుతున్నారని ఆరోపించారు. రూ.25లక్షల కోట్లు అదానీకి, అంబానీకి బీజేపీ అప్పనంగా కట్టబెడుతోందని ఆరోపించారు. తనను చంపాలని, జైలులో పెట్టాలనుకున్న వారు చనిపోయారన్నారు. ప్రపంచమంతా తిరిగి వచ్చానని, అలాంటి వాటికి తాను భయపడనని అన్నారు. సొంత అన్నే తనను చంపాలని చూసి ఆయనే చనిపోయాడని, ట్రస్టు బోర్డు సభ్యులు కూడా చంపాలని చూశారని ఆరోపించారు. వారంతా కూడా గుండెపోటు, యాక్సిడెంట్లలో చనిపోయారని తెలిపారు. నిత్యం సత్యం కోసం పోరాడతా కాబట్టే తనను చంపాలనుకునే వారికే నష్టం జరుగుతోందన్నారు. తాను దేవుడు పంపిస్తే వచ్చానని, తీన్మార్ మల్లన్నను కాపాడానని, కేసీఆర్ ఆస్పత్రిలో పడితే పలకరించి వచ్చానని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేకపోతే కాంగ్రెస్ పార్టీ కూడా భూస్థాపితం అవుతుందన్నారు. వరంగల్‌లో బాబు మోహన్‌ను నిలబెట్టానని, ఆయన్ను గెలిపించాలన్నారు. ఎన్నికల్లో ప్రజాశాంతి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, తాను విశాఖ ఎంపీగా పోటీ చేయబోతున్నట్టు వెల్లడించారు. అయితే తెలంగాణ నుంచి డబ్బు పంపి కొందరు తనను ఓడించాలని చూస్తున్నారని ఆరోపించారు. మునుగోడులో ఈవీఎంలు మార్చడం వల్లే ఓడిపోయానన్నారు. పోటీ చేసిన పార్టీ అభ్యర్థులందరికీ డబ్బులు వచ్చాయని, తాను ఎవరి దగ్గర తీసుకోలేదన్నారు. కేజ్రీవాల్‌ను గెలిపించినట్టు తనను గెలిపించుకోవాలన్నారు. ప్రస్తుతం బయట ఉండే దేశాన్ని కాపాడుతున్నానని, పార్లమెంట్‌లో ఉంటే మరింత కాపాడతానని పేర్కొన్నారు.

వేపలసింగారంలో తాగునీటి ఎద్దడి

- అంతంతమాత్రంగా మిషన్ భగీరథ నీరు
- ఎండిన బోర్లు ● పట్టించుకోని అధికారులు
- మాజీ సర్పంచ్ నీటి సరఫరాను అడ్డుకున్న అధికారులు

హుజూర్‌నగర్, మార్చి 23 : సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలం వేపలసింగారం ప్రజల గొంతెండిపోతోంది. వేపలసింగారం పంచాయతీ పరిధిలో 7,800 మంది జనాభా ఉన్నారు. ప్రత్యేక అధికార పాలనలో దాహం అంటూ కేకలు తప్పడం లేదు. అధికారుల పాలన అంతా అస్తవ్యస్థంగా మారింది. ప్రభుత్వం నీటిఎద్దడి నివారణకు లక్షల రూపాయలు మంజూరుచేసినా అవి కాగితాలపైనే ఉన్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో ఆరు భగీరథ ట్యాంకులు ఉన్నాయి. వాటిల్లో మూడు ట్యాంకులు కూడా సక్రమంగా పనిచేయడం లేదు. మొత్తం 16 బోర్లు ఉండగా భూగర్భజలాలు అడుగంటి చుక్కనీరు రావడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా మిషన్ భగీరథ నీరు రెండు రోజులకు ఒకసారి సరఫరా చేస్తున్నారు. మొత్తం 14 వార్డుల్లో సగం వార్డులకు నీరందడం లేదని ప్రజలు తెలిపారు. నీటిఎద్దడి తీర్చాలని గ్రామస్థులు అధికారులను కోరుతున్నా నామమాత్రపు చర్యలు తీసుకుంటున్నారన్న విమర్శలు ఉన్నాయి.



ట్యాంకర్ల ద్వారా నీటిసరఫరా చేస్తున్న సిబ్బంది

నివారణకు చర్యలు తీసుకోవాలి

గ్రామంలో నెలరోజుల నుంచి నీటిఎద్దడిపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. మాజీ సర్పంచ్ ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తుంటే అడ్డుకున్నారు. నీటిఎద్దడి నివారణకు చర్యలు తీసుకోకపోగా నీటి సరఫరాను అడ్డుకోవడం సరికాదు.

● కామళ్ళ ప్రభాకర్, గ్రామస్థుడు

నివారణకు చర్యలు తీసుకుంటున్నాం

వేపలసింగారంలో నీటిఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. గ్రామంలో సరిపడా నీళ్లు సరఫరా చేస్తున్నాం. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేవు. గ్రామంలో కావాలనే కొంతమంది నీటిఎద్దడిపై గొడవలు పెడుతున్నారు.

● గిరిజ, వేపలసింగారం, గ్రామకార్యదర్శి

నీటిసరఫరాను అడ్డుకున్న అధికారులు

వేపలసింగారంలో నీటిఎద్దడిని మాజీ సర్పంచ్ అన్నెం శిరీషాకొండారెడ్డి దృష్టికి గ్రామస్థులు తీసుకెళ్లారు. నెల రోజులుగా మంచినీరు సరఫరా కావడం లేదని ఆమెకు వివరించారు. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం చెప్పడంతో అన్నెం వెంకటరెడ్డి జ్ఞాపకార్థం 10 రోజులుగా ప్రతి రోజూ 30 వేల లీటర్ల నీటిని ట్యాంకర్ల ద్వారా ఆయా వార్డుల్లో సరఫరా చేస్తున్నారు. అయితే ఈ నీటి సరఫరాను శనివారం అధికారులు అడ్డుకున్నారు. నీటిని సరఫరా చేయవద్దని మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. దీంతో మాజీ సర్పంచ్ శిరీశకొండారెడ్డి నీటిసరఫరాను నిలిపివేశారు. అధికారులు నీటి సరఫరా చేయరు, చేసేవారిని చేయనివ్వరని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ శ్యామల మాట్లాడుతూ వేపలసింగారంలో నీరు పుష్కలంగా ఉందని, ప్రజలే నీటిని వృథా చేస్తున్నారన్నారు.

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే నిలిపివేశాం

వేపలసింగారంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే ట్యాంకర్ల ద్వారా ప్రైవేట్ వ్యక్తులు చేసే నీటిసరఫరాను నిలిపివేశాం. రెండురోజుల కిందట టెలీకాన్ఫరెన్స్‌లో గ్రామాల్లో బయటి వ్యక్తులు ఎవరినీ నీటిసరఫరా చేయనివ్వవద్దని ఆదేశించారు.

● లావణ్య, ఎంపీడీవో

ప్రాణం తీసిన పంచాయితీ

దేవరకొండ, మార్చి 23: బండరాళ్ల విషయంలో జరిగిన పంచాయితీ ఒక యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం తీదేడులో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. నాంపల్లి సీఐ నవీన్‌కుమార్, చింతపల్లి ఎస్ఐ యాదయ్యలు తెలిపిన వివరాల ప్రకారం... తీదేడు గ్రా మానికి చెందిన సంపంగి ఎల్లయ్య, రాజు (25)లు బండల రాళ్లను కొట్టి జీవనం కొనసాగిస్తున్నారు. కాగా బండరాళ్ల పంపకం విషయంలో శుక్రవారం రాత్రి సంపంగి ఎల్లయ్య కుమారుడు కోటేష్‌పై రాజు దాడి చేశాడు. విషయం తెలుసుకున్న సంపంగి ఎల్లయ్య తన కుమారుడిపై ఎందుకు దాడి చేశావని రాజును నిలదీశాడు. అంతేకాక ఆగ్రహంతో రాజుపై బండరాయి వేయడంతో తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు రాజుకు భార్య దేవి, కుమార్తె తిరుపతమ్మ, కుమారులు శివ, చరణ్‌లు ఉన్నారు. సంఘటనా స్థలాన్ని శనివారం ఉదయం దేవరకొండ డీఎస్పీ గిరిబాబు, నాంపల్లి సీఐ నవీన్‌కుమార్ సందర్శించారు. రాజు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి మృతుని కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్లయ్యపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

చికిత్సపొందుతూ గీత కార్మికుడు మృతి

చండూరురూరల్, మార్చి 23: చికిత్స పొందుతూ ఓ గీత కార్మికుడు మృతి చెందిన ఘటన చండూరు మండలం పుల్లెంల గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... పుల్లెంల గ్రామానికి చెందిన పాలకూరి మారయ్య (64) అనే గీత కార్మికుడు తన భార్య భారతమ్మతో కలిసి గ్రామశివారులో కల్లు గీసుకొని జీవనం సాగిస్తున్నారు. కాగా ఈ నెల 20వ తేదీన ఉదయం ప్రతీ రోజు మాదిరిగానే చవటకుంట పరిసర ప్రాంతంలో తాళ్లు ఎక్కేందుకు వెళ్లాడు. తాడు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుంచి పడి తీవ్రగాయాల పాలయ్యాడు. దీంతో గమనించిన స్థానికులు, కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతూ శనివారం ఉదయం మృతి చెందినట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.

కోదండరామస్వామి దేవాలయంలో చోరీ

చండూరురూరల్, మార్చి 23: నల్లగొండ జిల్లా చండూరు మండలం ఉడుతలపల్లి గ్రామంలోని కోదండరామస్వామి ఆలయంలో చోరీ జరిగింది. ఈ ఘటన శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం... గుర్తుతెలియని దుండగులు గ్రామంలోని కోదండరామస్వామి ఆలయంలోని ప్రధాన ద్వారం తాళాలు, వేసే పట్టీని విరగ్గొట్టి ఆలయంలోని గర్భగుడిలోకి ప్రవేశించారు. ఆలయంలో ఉన్న 250 గ్రాముల వెండి శఠగోపం, మూడు జతల పుస్తెలు, మెట్టెలు అపహరించారు. పూజారి రోజు మాదిరిగా శుక్రవారం సాయంకాలం పూజ ముగిసిన తర్వాత రాత్రి గుడి ఆవరణలోని లైట్లు వేసి తాళాలు వేసి ఇంటికి వెళ్లిపోయాడు. శనివారం ఉదయం నిత్యపూజలో భాగంగా ఆలయానికి చేరుకోగా ఆలయ గర్భగుడి తలుపుల తాళాలు, వాటి పట్టీలను పగలగొట్టి చెల్లాచెదురుగా పడి ఉండటాన్ని గమనించి, వెంటనే గ్రామంలోని పెద్దలకు, ప్రజలకు సమాచారం అందించాడు. అక్కడకి వెళ్లి గమనించగా తెలియని దుండగులు ఆలయంలో ప్రవేశించి స్వామివారి శఠగోపం, మూడు అమ్మవారి పుస్తె మెట్టెల జోళ్లు, హుండీలోని డబ్బులు చోరీకి గురైనట్లు గుర్తించి, పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్ఐ సురేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద మంటలు

తిప్పర్తి, మార్చి 23: గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించిన ఘటనలో శనివారం పెనుప్రమాదం తప్పింది. నల్లగొండ ఫైర్‌స్టేషన్ ఆఫీసర్ ఎ.సత్యనారాయణరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.... తిప్పర్తి మండల పరిధిలోని రామలింగాలగూడెం గ్రామశివారులోని విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు ఉన్న వరిపొలాలు కోశారు. దీంతో అక్కడ ఉన్నటువంటి గడ్డికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. అక్కడ నుంచి మొదలైన మంటలు వరిగడ్డితో పాటు పక్కనే ఖాళీ స్థలంలో ఉన్న ఎండుగడ్డికి కూడా మంటలు వ్యాపించాయి. దీంతో పక్కనే ఉన్న జమాయిల్ తోట, అందులో నివాసముంటున్న ఇంటి వైపునకు మంటలు వ్యాపించాయి. దీంతో గమనించిన అన్నెపూరి సత్యనారాయణ ఇచ్చిన సమాచారం మేరకు సిబ్బందితో అక్కడికి చేరుకొని మంటలను ఆర్పి అదుపు చేసినట్లు నల్లగొండ ఫైర్‌స్టేషన్ ఆఫీసర్ ఎ.సత్యనారాయణరెడ్డి తెలిపారు.

రూ.20 లక్షల దుస్తులు, నగదు పట్టివేత

అనంతగిరి/పెన్‌పహాడ్, మార్చి 23: ఎన్నికల కోడ్ నేపథ్యంలో నిర్వహిస్తున్న తనిఖీల్లో భాగంగా సూర్యాపేట జిల్లాలో శనివారం రూ.57,600 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా రూ.20లక్షల విలువైన దుస్తులను పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. అనంతగిరి మండలం శాంతినగర్ చెక్‌పోస్టు వద్ద ఖమ్మం నుంచి కోదాడకు అక్రమంగా రెండు డీసీఎంలలో తరలిస్తున్న సుమారు రూ.20లక్షల విలువైన దుస్తువులను తనిఖీల్లో గుర్తించి, స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపారు. దుస్తులను ఎన్నికల అధికారికి అప్పగించినట్టు ఆయన తెలిపారు. అదేవిధంగా పెన్‌పహాడ్ మండలం నాగులపాటిఅన్నారం గ్రామంలో రూ.57,600 నగదును పట్టుకున్నట్లు ఎస్ఐ పెరిక రవీందర్ తెలిపారు. సింగారెడ్డిపాలెం గ్రామానికి చెందిన గ్రామస్థులు అవంతీపురం నుంచి వస్తుండగా వారి వద్ద ఎటువంటి ఆధారాలు లేని రూ.57,600 నగదును తనిఖీల్లో గుర్తించినట్లు ఎస్ఐ తెలిపారు. నగదుకు సంబంధించిన కాగితాలు వారి వద్ద లేకపోవడంతో సీజ్ చేసినట్లు తెలిపారు.

పేటలో బస్సు, లారీ ఢీ

ఆరుగురికి గాయాలు

సూర్యాపేట రూరల్, మార్చి 23 : జిల్లా కేంద్రంలోని రాయినిగూడెం వద్ద శనివారం రాత్రి జాతీయ రహదారిపై లారీ, ఆర్టీసీ బస్సు ఢీకొని ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం నుంచి హైదరాబాద్ వెళ్తున్న లారీ రాయినిగూడెం వద్ద యూటర్న్ తీసుకుంటున్న సమయంలో ఖమ్మం నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఆర్టీసీ రాజధాని బస్సు లారీని వెనక నుంచి ఢీకొట్టింది. ఈ ఘటన సమయంలో బస్సులో 9 మంది ప్రయాణికులు, ఇద్దరు బస్సు సిబ్బంది ఉండగా, ఆరుగురికి తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుల్లో ఖమ్మం పట్టణానికి చెందిన శంకర్, మున్నీసా, భరత్, చైతన్య, అభినందన్, డ్రైవర్ అప్పారావులకు తీవ్రగాయాలు కాగా, మరొకరికి స్వల్పగాయాలయ్యాయి. వీరిని సూర్యాపేట ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనపై బస్సు డ్రైవర్ అప్పారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ బాలునాయక్ తెలిపారు.





సూర్యాపేట ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

ఎన్నికల నిబంధనల ఉల్లంఘన

లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిబంధనలు ప్రకటించింది. ఈ మేరకు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిదే తరువాయి కోడ్ అమల్లోకి వచ్చింది. ఈ తరుణంలో ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధుల ఫోటోలు కనిపించకుండా తొలగించాలి. కానీ, భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మాత్రం తొలగించలేదు. నిబంధనల ఉల్లంఘనకు శనివారం భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వేదికయ్యింది. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉన్నట్లు ఒక రోజు ముందస్తు సమాచారం మేరకు పెద్ద ఎత్తున డబుల్ బెడ్ రూం లబ్ధిదారులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. 11.30గంటలకు క్యాంపు కార్యాలయానికి, చేరుకున్న ఎమ్మెల్యే ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి వీరి కోసం సాయంత్రం సమయం కేటాయించారు. స్థానిక పోలీసులు సమక్షంలోనే ఎన్నికల నిబంధనల తుంగలో తొక్కారు. క్యాంపు కార్యాలయం పక్కనే ఉన్న అతిథి గృహం మాత్రం నిబంధనల ప్రకారం మూసివేశారు. ఎలాంటి నిబంధనలు పాటించకుండా యథేచ్ఛగా క్యాంపు కార్యాలయం వద్ద ఉల్లంఘన జరగడం జిల్లా కేంద్రంలో చర్చాంశనీయమైంది.

-స్టాఫ్ ఫోటోగ్రాఫర్, యాదాద్రి



యాదాద్రి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం, ఎమ్మెల్యే ఫొటోలను తొలగించని దృశ్యం

ఎండిన పంటలకు నష్టపరిహారం అందించాలి



ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న రైతు కూలీ సంఘం నాయకులు

హుజూర్‌నగర్, మార్చి 23 : ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు పోటు లక్ష్మయ్య డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులు, కుంటలు,బోరుబావుల కింద జిల్లాలో మూడున్నర లక్షల ఎకరాల్లో సాగుచేసిన పంటలు ఎండిపోయాయన్నారు. వర్షాభావ పరిస్థితులతో భూగర్భజలాలు అడుగంటి పోయాయన్నారు. ప్రభుత్వం తక్షణమే సర్వే చేసి నష్టపరిహారం అందించాలన్నారు. కార్యక్రమంలో మేకల కనకారావు, వెంకటయ్య, అంజయ్య, సాంబయ్య, లఘుపతి, దూద్యా, నగేష్, సైదులు, వెంకటేశ్వర్లు, శ్రీను, లచ్చయ్య, ముత్తయ్య, సైదా, రమేష్,నరేష్ పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని గద్దెదించాలి

తుంగతుర్తి, మార్చి 23 : పార్లమెంట్ ఎన్నికల్లో కార్మికులంతా ఐక్యమై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని దించేందుకు సన్నద్ధం కావాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండలకేంద్రంలో నిర్వహించిన సీఐటీయూ సమావేశంలో ఆయన మాట్లాడారు. షెడ్యూల్ పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు కనీస వేతన సవరణ జీవోలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ అధికారంలోకి రాకముందు బూటకపు వాగ్ధానాలు చేసి అధికారంలోకి వచ్చాక హామీలను తుంగలో తొక్కిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ధ్వంసం చేసి పురాతన మనుధర్మ చట్టాలను తెచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారన్నారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాంబాబు, శ్రామిక మహిళా కన్వీనర్ చెరుకు యాకలక్ష్మి, వజ్జె సైదయ్య, అవిలయ్య, బాబు, సింగిల్‌రావు, యాదగిరి, వెంకటేశ్వర్లు, వెంకన్న, జానకిరాములు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటుచేయాలి


ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

కోదాడ టౌన్, మార్చి 23 : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని బీజేపీ నాయకులు కనగాల నారాయణరావు డిమాండ్ చేశారు. శనివారం బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిట్టిబాబు, జిల్లా ప్రధానకార్యదర్శి చిలుకూరు శ్రీను ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో రైతు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైస్‌మిల్లర్స్ ఎమ్మెస్పీ ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. వరి సాగు చేసిన రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేక చాలాఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే ఐకేపీ కేంద్రాలను ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ కనగాల నారాయణ, కిసాన్‌మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీను, సత్యనారాయణ, శ్రీను, శ్రీనివాస్, సతీష్, ఉపేందర్ నాయకులు పాల్గొన్నారు.

పశువుల ఆరోగ్యంపై రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

మద్దిరాల, మార్చి 23 : వేసవికాలం సీజన్‌లో రైతులు పశువుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పశువైద్యాధికారి వెంకన్న అన్నారు. శనివారం మండలంలోని ముకుందాపురం గ్రామంలో పశువులకు టీకాలు వేసి ఆయన మాట్లాడారు. గ్రామాలల్లో పశువులు ఉన్న వారు తప్పనిసరిగా పశువైద్యాధికారుల సూచనలు తీసుకోవాలన్నారు. జీవాలకు ఎలాంటి రోగాలు రాకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి ఆసీపా, గోపాలమిత్రలు శ్రవణ్‌కుమార్, లింగమూర్తి పాల్గొన్నారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో మతోన్మాద శక్తులపై ఉద్యమించాలి

(ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్)
స్వాతంత్ర సమరయోధుడి పోరాట భగత్‌సింగ్ స్ఫూర్తితో మతోన్మాద విధానాలపై ఉద్యమించాలని నాయకులు ఆకాంక్షించారు. శనివారం జిల్లా వ్యాప్తంగా భగత్‌సింగ్ 93వ వర్ధంతిని నిర్వహించారు. విప్లవ వీరులు, స్వాతంత్ర్య సమరయోధులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల పోరాట స్ఫూర్తిని గుర్తు చేసుకున్నారు. జిల్లా కేంద్రంలోని నవోదయ పాఠశాలలో క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కుల, మత వర్గ రహిత సమాజ స్థాపన కోసం భగత్‌సింగ్ అనేక పోరాటాలు చేశారని కొనియాడారు. యువత ఉద్యమించి, నిరుద్యోగం, పేదరికం లేని సమాజం కోసం కృషి చేయాలని కోరారు.


సూర్యాపేట ఎంవీఎన్ భవనంలో భగత్ సింగ్ చిత్రపటం వద్ద నినాదాలు చేస్తున్న సీపీఎం నాయకులు


సూర్యాపేట నవోదయ పాఠశాలలో క్విజ్ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం




కోదాడ, ఆత్మకూర్(ఎస్) మండలం తుమ్మల పెన్‌పహాడ్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు, సూర్యాపేటలో నివాళులర్పిస్తున్న ఆమ్ ఆద్మీ నాయకులు

తాగునీటికి ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకోవాలి






నేరేడుచర్లలో తాగునీటిపై సమీక్షిస్తున్న ఆర్డీవో శ్రీనివాసులు, మునగాల, నడిగూడెం, మోతె సమావేశాల్లో మాట్లాడుతున్న ఎంపీపీలు బిందు, జ్యోతిమధుబాబు, ఆశ

నేరేడుచర్ల, మార్చి 23: తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని హుజూర్‌నగర్ ఆర్డీవో శ్రీనివాసులు ఆదేశించారు. శనివారం నేరేడుచర్ల మునిసిపాలిటీలో అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. తాగునీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వాటిని అధిగమించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడా ప్రజలకు ఇబ్బందులు వచ్చినా వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో కమిషనర్ అశోక్‌రెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మునగాల రూరల్: అన్నిగ్రామాల్లో మంచినీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఎంపీపీ ఎలక బిందునరేందర్‌రెడ్డి కోరారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. సమావేశంలో జడ్పీటీసీ నల్లపాటి ప్రమీలశ్రీనివాస్, వైస్ ఎంపీపీ బుచ్చి పాపయ్య, ఎంపీడీవో రమేష్‌దీన్‌దయాల్, తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీవో భూపాల్‌రెడ్డి, కందిబండ సత్యనారాయణ, సీతారాములు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నడిగూడెం: వేసవి దృష్ట్యా బోర్లు, బావులను పరిశీలించాలని ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. తాగునీటి సమస్య ఉన్న చోట ట్యాంకుల ద్వారా నీరు సరఫరా చేయాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జడ్పీటీసీ బానాల కవితనాగరాజు, వైస్‌ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో ఇమాం, తహసీల్దార్ హేమమాలిని, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మోతె: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిలు సీసీ రోడ్లు ఇతర అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేశారని ఎంపీపీ ముప్పాని ఆశ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజలకు అధికారులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. సమావేశంలో ప్రభుత్వ పథకాల అమలును అధికారులు చదివి వినిపించారు. సమావేశంలో జడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు, వైస్‌ఎంపీపీ షైనంపాటి సునీతమల్లారెడ్డి, తహసీల్దార్ సంఘమిత్ర, ఇన్‌చార్జి ఎంపీడీవో హరిసింగ్‌నాయక్, సూపరింటెండెంట్ వెంకటాచారి. అధికారులు పాల్గొన్నారు.

అనంతగిరి : మండలంలో అమీనాబాద్, మొగలాయికోట, వాయిల సింగారంతో పాటు శాంతినగర్, కిష్టాపురం గ్రామాల్లో తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆర్డీవో సూర్యనారాయణ ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కోతలు పూర్తయిన పొలాల వద్ద బోరుబావులను అద్దెకు తీసుకుని తాగునీటిని అందించాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో నాగేశ్వరరావు, తహసీల్దార్ రవికుమార్, అధికారులు పాల్గొన్నారు.

అర్వపల్లి : మంచినీటి సమస్య తలెత్తితే వెంటనే తీరుస్తామని ప్రత్యేకాధికారి శ్రీధర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అర్వపల్లి, గోపాలపురం గ్రామాల్లో నీటిసమస్య ఎద్దడిని అధికారులు పరిశీలించారు. రైతుల బోర్లను అద్దెకు తీసుకుని సమస్య పరిష్కరిస్తామన్నారు. వారి వెంట ఎంపీడీవో సందీప్‌కుమార్, ఏఈ మహేష్, శ్రావణి పాల్గొన్నారు.

కొనసాగుతున్న పదోతరగతి పరీక్షలు

సూర్యాపేట అర్బన్, మార్చి 23: పదో తరగతి పరీక్షల్లో భాగంగా శనివారం గణితం పరీక్ష నిర్వహించారు. జిల్లాలోని 67పరీక్షా కేంద్రాల్లో మొత్తం 11946మంది విద్యార్థులకు 11,905మంది హాజరు కాగా 41 మంది గైర్హాజరయ్యారు. ప్రైవేట్ విద్యార్థులు 104మందికి 95మంది హాజరుకాగా తొమ్మిది మంది గైర్హాజరయ్యారని డీఈవో అశోక్ తెలిపారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

కోదాడ రూరల్, మార్చి 23 : కోదాడ మండల పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ రామిశెట్టి శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొమరబండ పరిశ్రమకు సంబంధించిన ఫీడర్ పరిధిలో కొమరబండ గ్రామంతో పాటు కేఎల్ఆర్, దోరకుంట పరిశ్రమల ఏరియా, నల్లబండగూడెం ఏజీయల్, గుడిబండ ఏజీయల్ ఫీడర్, ఎర్రవరం ఫీడర్ 11కేవీ లేన్లలో మరమ్మతులు, ట్రీ కటింగ్ కోసం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

నడిగూడెం: నడిగూడెం సబ్‌స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ ఎస్‌కె.సైదా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లేన్లకు అడ్డుగా ఉన్న చెట్లకొమ్మలు తొలగిస్తున్నందున సరఫరా నిలిపివేస్తామని వినియోగదారులు సహకరించాలని కోరారు.

108 వాహనంలో మహిళ ప్రసవం

మునగాల రూరల్, మార్చి 23 : మండలంలోని వెంకట్రామపురం గ్రామానికి చెందిన కొండమీది మౌనికకు శనివారం పురిటినొప్పులు వచ్చాయి. కుటుంబ సభ్యులు 108 వాహనానికి ఫోన్ చేయగా రావడంతో అందులో మౌనికను సూర్యాపేట ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో సాధారణ ప్రసవం జరిగింది. తల్లీ, బిడ్డ క్షేమంగా ఉన్నారని 108 సిబ్బంది ఈఎంటీ ఇమాం పాషా తెలిపారు. ఈ సందర్భంగా 108 సిబ్బందికి ఈఎంటీ ఇమాం పాషా, పైలట్ శోభన్‌బాబులకు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

సమగ్ర పోషక వినియోగంతో పోషకాల లభ్యత

గరిడేపల్లి, మార్చి 23 : సేంద్రీయ వ్యవసాయం ద్వారా భూసారం అభివృద్ధి చెంది, సమగ్ర పోషక యాజమాన్యంతో పోషకాల లభ్యత పెరుగుతుందని నేషనల్ ఫర్టిలైజర్ రాష్ట్ర మేనేజర్ సురేష్‌కుమార్ ఉజ్జనియ తెలిపారు. శనివారం మండలంలోని గడ్డిపల్లి కేవీకేలో నేల ఆరోగ్య పరిరక్షణ, పోషక యాజమాన్యంపై ఒక రోజు అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. సేంద్రీయ పంటలకు అధిక ధర వస్తుందన్నారు. కార్యక్రమంలో కేవీకే సీనియర్ శాస్త్రవేత్త, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డీ నరేష్, మృత్తిక శాస్త్రవేత్త ఏ కిరణ్, శాస్త్రవేత్తలు సీహెచ్ నరేష్, డీ ఆదర్శ్, సుగంధి, రైతులు పాల్గొన్నారు.

సారా, రేషన్ బియ్యం పట్టివేత

మద్దిరాల / తుంగతుర్తి, మార్చి 23 : మండలంలోని గోరెంట్ల గ్రామంలో ఐదు లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ మధునాయుడు శనివారం తెలిపారు. గోరెంట్ల గ్రామానికి చెందిన పేరబోయిన వెంకటమ్మ ఇంట్లో సారా ఉన్నట్లు సమాచారంతో స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అదే గ్రామంలో ఆమంచి మహేష్ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన రెండు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు తెలిపారు. అతడిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం తూర్పుతండాకు చెందిన అంగోతు రవీందర్‌నాయక్ పాలేరు వాగు నుంచి ట్రాక్టర్‌లో ఇసుక తరలిస్తుండగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

నాటుసారా తయారు చేస్తే చర్యలు

తుంగతుర్తి, మార్చి 23 : నాటుసారా విక్రయించినా, కొనుగోలు చేసినా కఠిన చర్యలు తప్పవని సీఐ శ్రీను అన్నారు. శనివారం మండలంలోని దేవునిగుట్ట తండా, రావులపల్లి గ్రామాల్లో ఎక్సైజ్, సివిల్ పోలీస్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి 100 లీటర్ల బెల్లం పానకాన్ని, 5 లీటర్ల నాటుసారాను సీజ్ చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో బెల్ట్‌షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు ఏడుకొండలు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నారాయణపురం సొసైటీ అధ్యక్షుడిగా మట్టయ్య

చిలుకూరు, మార్చి 23 : మండలంలోని నారాయణపురం ప్రాథమిక సహకార సంఘం తాత్కాలిక అధ్యక్షుడిగా దేశబోయిన మట్టయ్య శనివారం బాధ్యతలు స్వీకరించారు. చైర్మన్‌గా ఉన్న కొండా సైదయ్య నిధులను సొంత అవసరాలకు వాడుకున్నట్లు డైరెక్టర్లు జిల్లా సహకార సంఘ అధికారికి ఫిర్యాదు చేశారు. దీంతో చైర్మన్ సైదులను విధుల నుంచి తొలగించి సంఘ కార్యకలాపాల నిర్వహణ కోసం తాత్కాలిక మట్టయ్యను అధ్యక్షుడిగా నియమించారు.

క్రీడాపోటీలను స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

మునగాల రూరల్, మార్చి 23 : క్రీడాపోటీలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని రేపాల గ్రామ లక్ష్మీనృసింహస్వామి చైర్మన్ సారిక చిన్నరామయ్య అన్నారు. ఆలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం గ్రామంలో రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి, మాట్లాడారు. పోటీల్లో పరిసర ప్రాంత క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. పోటీలకు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మేకల రామారావు, పల్లి సైదిరెడ్డి, రావులపెంట సతీష్, సోమవంగు సాయిరాం, చిట్యాల నాగిరెడ్డి, మెరుగు లక్ష్మణ్, రావుల కొండలు, బత్తుల నవీన్, సాజన్‌రెడ్డి, ఠాగూర్, కందిబండ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల రక్షణకు ఎనలేని కృషి

సూర్యాపేటఅర్బన్ మార్చి 23 : మహిళల రక్షణ విషయంలో జిల్లా పోలీస్ ఎనలేని కృషి చేస్తుందని సూర్యాపేట-టూటౌన్ ఎస్ఐ మహేంద్రనాథ్, షీటీం ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శనివారం షీటీం ఆధ్వర్యంలో పట్టణంలోని జయపాఠశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మహిళలు, విద్యార్థినీలు ఎక్కడైనా వేధింపులకు గురైతే డయల్-100కు ఫోన్ చేయాలన్నారు. సమావేశంలో జయపాఠశాల డైరెక్టర్లు ఏలే వేణుగోపాల్, జల్లా పద్మ, బింగి జ్యోతి, షీటీం సభ్యులు జాఫర్, ఎల్లారెడ్డి, గోపి, చారి, కృష్ణ, గురులింగం, నాగార్జున పాల్గొన్నారు.

విద్యార్థుల ఆసక్తిని గుర్తించాలి

సూర్యాపేట అర్బన్, మార్చి 23 : తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల ఆసక్తిని గుర్తించి ఆ దిశగా ప్రోత్సహించాలని జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి దేవరశెట్టి జనార్థన్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎంఎస్ రెడ్డి పాఠశాల వార్షికోత్సవంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించి, మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చామకూరి శ్రీనివాస్, ప్రిన్సిపల్ రజిని, ఉపాధ్యాయులు ఆవుల వీరభద్రం, ఆనంద్ భాస్కర్, లింగాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

గరిడేపల్లి: నేరేడుచర్ల బ్లాక్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శిగా గరిడేపల్లి మండలం పరెడ్డిగూడెం గ్రామానికి చెందిన మేకల మల్లారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి, నాయకులు రమేష్, గుండు రామంజి, చింతల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శిగా ఎన్నికైన జక్కుల వీరయ్యకు యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం చేశారు. గజమాల, శాలువాలతో సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అశోక్, శివ, రాజేష్, ముస్తఫా, పర్వతాలు, వెంకట్, కోటి పాల్గొన్నారు.

తుంగతుర్తి: పెంచిన టెట్ ఫీజ్‌ను తక్షణమే తగ్గించాలని బీఆర్ఎస్ నాయకుడు మట్టిపల్లి వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం మొదటి పేపర్ రూ.200, రెండో పేపర్ రూ.300లుగా నిర్ణయిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రెండుపేపర్లకు కలిపి రూ.3వేలకు పెంచడం దారుణమన్నారు. అదేవిధంగా 11 జిల్లాలోనే పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేస్తామనడం సరికాదని, విద్యార్థులకు భారం మరింత పడుతుందన్నారు. తక్షణమే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని 33 జిల్లాలో పరీక్షను నిర్వహించాలని కోరారు

మఠంపల్లి: పెదవీడు పరిధిలోని 540 సర్వేనంబర్ భూపరిరక్షణ సమితి నాయకులు హైదరాబాద్‌లో మంత్రి సీతక్క కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుమన్‌నాయక్ మాట్లాడుతూ కొన్నేళ్లుగా అర్హులైన రైతులకు పట్టాలు, సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. మంత్రి ప్రత్యేక దృష్టి సారించి విచారణ జరిపి ఆదుకోవాలన్నారు.

తిరుమలగిరి: తిరుమలగిరి పట్టణం మాలిపురం ప్రాంతానికి చెందిన పోతరాజు ఇటీవల మృతి చెందాడు. అతడితో చదువుకున్న పదో తరగతి విద్యార్థులు రూ.59,000 కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో శ్రీశైలం, రంజిత్, విజయ్, పూల్‌సింగ్, సోమన్న, నాగరాజు, శంకర్,వెంకన్న పాల్గొన్నారు.

మునగాల రూరల్: మండలకేంద్రానికి చెందిన రాయల శేషుకు ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును వైస్‌ఎంపీపీ బుచ్చిపాపయ్య పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాసర్ల కోటేశ్వరరావు, మండల అధికార ప్రతినిధి వేనేపల్లి వీరబాబు పాల్గొన్నారు.

సూర్యాపేటటౌన్/నేరేడుచర్ల : ఐఎఫ్‌టీయూ నాయకుడు కిరణ్ మృతి బాధాకరమని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి వీరబోయిన రమేష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని విక్రమ్‌భవన్‌లో కిరణ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, మాట్లాడారు.రెండు రోజుల కిందట అనారోగ్యంలో మృతి చెందిన కిరణ్ నిత్యం ప్రజల సమస్యలపై పోరాటం చేశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో నాయకులు గోగుల వీరబాబు, సయ్యద్, గులాం హుస్సేన్, పద్మ, బన్నీ పాల్గొన్నారు. నేరేడుచర్లలో జరిగిన కార్యక్రమంలో కిరణ్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో నగటు హుస్సేన్, దేవయ్య, కృష్ణయ్య, జాని, బాలస్వామి, పావని, కోటమ్మ, కావ్య, కరుణాకర్ పాల్గొన్నారు.

మఠంపల్లి: చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండునాయక్, పార్టీ మండల కార్యదర్శి మాలోతు బాలునాయక్ అన్నారు. పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. తక్షణమే రజాకార్ సినిమాను సెన్సార్ బోర్డు రద్దు చేయాలన్నారు. సినిమాను బీజేపీ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధికోసమే ఈ సినిమా చిత్రీకరించారన్నారు.

అనంతగిరి : మండలంలోని తమ్మరబండపాలెం వద్ద ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేసినట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఇసుకను గోండ్రియాల, బండపాలెం మీదుగా కోదాడకు తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. ట్రాక్టర్ల డ్రైవర్లు, యజమానులపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.